# మినీ కథ

## నారద

నారాయణ, నారాయణ అంటూ దేవలోకం మీదుగా వెళ్తున్న నారద మహర్షికి ఒక విషయం స్ఫురించింది. 'తనకు (కలహ) భోజనం దొరికి చాలా రోజులయింది' అని. దాదాపు అందరి వీక్‌నెస్‌లపైనా అన్ని మార్గాలు పూర్తయ్యాయి అనుకుంటూ భూలోకం వైపు వెళ్తూ మేఘాల్లోంచి, (కింది) భూలోకానికి చూసాడు. తిరుమల శిఖరాలమీద ధగధగా మెరుస్తున్న సప్తగిరీంద్రుని కొలువు. అందులో గర్భ గృహంపైన పంచలోహాలతో చేసి, ప్యూర్ (ట్వెంటిఫోర్) కేరట్‌తో కోటింగ్ యిచ్చిన విమానం కన్పించింది. అంతే, బంగారం ఎండలో మెరిసినట్లే, నారద మహర్షి మదిలో ఒక్క ఆలోచన 'తళుక్కు' మంది.

'నారాయణ...నారాయణ'అంటూ కుబేరుని నివాసం ముందు ఆగాడు. సతీసమేతంగా యింయం ఫోంబెడ్‌మీద కూర్చుని 'ఎపెల్' టి.వి లో ఇంగ్లండ్ - వర్సస్ ఇండియా క్రికెట్ మాచ్ చూస్తున్న కుబేరుడికి ఈ అలికిడి విన్పించలేదు. నారద మహర్షి 'నారాయణ - నారాయణ' అంటూ తన కోడ్‌వర్డ్స్ కాస్త బిగ్గరగా ఉచ్ఛరించాడు. కుబేరుడు ఫులిక్కిపడి తన భార్య భుజంపైన వున్న చెయ్యి తీసి, జరిగి కూర్చున్నాడు. "ఈ సన్యాసికి వేళాపాళా లేదు .." అనుకుంటూ "ఎవరక్కడ" అనబోయి, కాలింగ్‌బెల్ నొక్కాడు. యంత్రోతు సవినయంగా వంగి 'ఆజ్ఞ' అనబోయి, 'యస్సార్'అన్నాడు

"వెళ్ళి తలుపు తియ్యి" అన్నాడు కుబేరుడు.

"నారాయణ .. నారాయణ" అంటూ సరాసరి కుబేరుడు కూర్చున్న గదికే వచ్చాడు నారద మహర్షి.

"దేవర్షులకు వందనములు"అంటూ లేచి నమస్కరించిన కుబేరుడ్ని ఆశ్చర్యంతో చూస్తుండి పోయింది అతని సతీమణి. దేవి .నువ్వెళ్ళి వేడిగా బూస్ట్ కలిపి దేవర్షుల వారికి తీసుకురా" అన్నాడు కుబేరుడు. ఫ్రెంచ్ సోఫామీద కూర్చున్న నారద మహర్షి వెనక్కి ఆనుకుని, "నీతో ఒక ముఖ్యమైన సంగతి మాట్లాడాని కొచ్చాను"అన్నాడు ముందుకి వంగి కుబేరుడితో. "ఏమిటది" అన్నాడు కుబేరుడు కూడా ముందుకు వంగి.

"పద్మావతితో తన పెళ్ళి జరగటానికి మన వెంకన్న నీవద్ద యాభై వేల ట్రిలియన్ డాలర్లు తీసుకున్నాడు గదా (వంద మిలియన్లు, ఒక బిలియను, వంద బిలియన్లు ఒక్క ట్రిలియను ఊహ మాత్రమే) ఇది వరకు, వడ్డీ ఏమన్నా చెల్లించాడా, పోని లేట్ పేమెంట్ చేస్తానని నీతో పర్సనల్‌గా చెప్పాడా, కనీసం మెస్సెంజర్ని పంపాడా .."అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. "అబ్బే... లేదే..."అంటూ సాలోచనగా తల అడ్డంగా ఊపుతున్న కుబేరుడ్ని చూసి, తన బొజ్జ తడుముకున్నాడు నారద మహర్షి.

ఇలా అయితే "కుబేరుడి బొక్కసం నిండుకుంది" అని "దేవదూత్" పేపర్లో పెద్దక్షరాలతో వేసేస్తాడు దేవదూత్ ఎడిటర్... అప్పుడు నిన్ను అందరు కుబేరుడు-అని పిలవటం మానేసి, "కుచేలుడు" అంటారు.

అసలు భూలోకంలో, బాంకుల్లో



# సత్రము — మినీ కథ

అప్పులు తీసుకుంటే ఏడాదికోసారి ఎంత వడ్డీ క్రెడిట్ చెయ్యాలో తెలుసా. నీఅప్పు తీర్చకనే వెంకన్న తనకొచ్చే, రోజువారి కలెక్షన్లని, ఫిక్సెడ్ డిపాజిట్లలో వేసి, ఎంత వడ్డీ రాబట్టుకుంటున్నాడో తెలుసా" అన్నాడు నారద మహర్షి.

"ప్రస్తుతం నా బొక్కసం కూడా దాదాపు ఖాళీయే మహర్షి" అన్నాడు కుబేరుడు.

రెండు 'ఏరా' గ్లాసుల్లో బూస్ట్‌తెచ్చి, స్వామీ 'బూస్ట్' అనగానే, కుబేరుడు లేచి ఆగ్లాసు అందుకుని ఒకటి నారదమహర్షికిచ్చాడు.

"నీ ఖజానా ఖాళీఅయి నువ్విలా అవస్థలు పడుతుంటే అక్కడ వెంకన్న, వజ్రకిరీటాలు చేయించుకుంటూ నిత్య కల్యాణాలు జరుపుకుంటూ, నిత్యాన్నదానాలు చేయిస్తున్నాడు. అంతేకాదు, సత్రంమీద సత్రం గదులూ, లెక్కలేనన్ని అతిథి గృహాలు కట్టిస్తూ, పరిసరాలన్నంతా నందనవనం చేస్తున్నాడు. "ఒక్కమాటలో చెప్పాలంటే, మన నందనవనంలోని పారిజాతం పార్కుకంటే తిరుమల నందనవనం ఎక్కువ అట్రాక్టివ్‌గా మారే రోజులు దగ్గరున్నాయి కాబట్టి, నువ్వు వెంటనే వెళ్ళి, పద్మావతి శ్రీనివాస కల్యాణానికి వెంకన్న తీసుకున్న డబ్బు గురించి వెంకన్నని అడుగు" అన్నాడు. 'అలాగే మహర్షి అంటూ లేచి హేంగర్‌కి తగిలించి వున్న సఫారి సూటింగ్, తొడుక్కుని, షూస్ తొడుక్కుంటున్న కుబేరుణ్ని చూసి కుబేరా "ఒక్క నిమిషం" ఈ మధ్య వెంకన్న టూర్ లెక్కువ తిరుగుతున్నాడు హెడ్‌క్వార్టర్సులో వున్నాడో లేదో ఒకసారి డయల్‌చేసి ఆనక బయదేరు" ఇక నేవస్తా."

'నారాయణ....నారాయణ' అంటూ తిరుమలలో తిరుమలేశుని మహాద్వారంముందు వచ్చి నిలబడ్డాడు నారదమహర్షి. 'వెళ్ళు. వెళ్ళు అవతలి కెళ్ళవయ్య' ఎవ్వరూ ఇలా వెళ్ళకూడదు, క్యూకాంప్లెక్స్‌నుండేరావాలి. వెళ్ళు అంటూ అవతలకు నెట్టారు అక్కడి సిబ్బంది "బాబు నేను దర్శనానికి రాలేదయ్యా. వెంకన్నతో పర్సనల్‌గా మాట్లాడాని కొచ్చాను, నారదమహర్షినయ్యా" గింజుకున్నాడు నారదమహర్షి. "చాలు చాల్లే వెళ్ళవయ్యా. మా రాష్ట్రమంత్రులే, వైకుంఠ ద్వారంనుండి వస్తూంటే నిన్నెలా పంపిస్తాం?" అంటూ గెంటారు నారద మహర్షిని. నారదుడు క్రిందపడి లేచి దుమ్ము దులుపుకుంటూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వైపు వెళ్ళాడు.

"స్వామీ. వెంకన్నా, నీతో మాట్లాడ్డాని కొచ్చానయ్యా అంటూ మొత్తుకున్నాడు నారద మహర్షి. గర్భగృహంలో అడుగు పెట్టిన క్షణంనుండి, క్యూ కాంప్లెక్స్‌నుంచి నడిచి, నడిచి, అతని కాళ్ళు పీకుతున్నాయి. "ఈ పిచ్చి బ్రాహ్మణుడ్ని అవతలికి గెంటండి" అంటూ లాగేశాడు అక్కడి సిబ్బంది నారద మహర్షిని. నారద మహర్షి క్రింద పడ్డాడు. వెనుకగా తొక్కుబడ్డ జనం తనమీదే నడుస్తూ, త్రొక్కుతూ వెళుతున్నారు. ఎవరూ తన గురించి పట్టించుకోలేదు. ఇహ లాభంలేదని, లేచి కుంటుకుంటూ ప్రదక్షిణంచేసి యోగ నరసింహ స్వామి మందిరంలోకి వెళ్ళి "అయ్యా నరసింహ... ఆయన సరే పలకడు, నువ్వైనా నీ నిష్ఠ సడలించి మాట్లాడు స్వామీ" అని తన బాధంతా చెప్పాడు నారద మహర్షి. యోగ నరసింహస్వామి అంతా విని బాధపడ్డాడు. రాత్రికి వెంకన్న ఏకాంతంగా కలిసే ఏర్పాట్లు చేస్తానన్నాడు. ఇప్పుడిక గుడిబయటకు వెళితే మళ్ళీ పూర్వంలా నడవాలి, నా వెనుకే దాక్కో అన్నాడు నారద మహర్షిని.

"నారాయణ... నారాయణ" అంటూ వెంకన్న బెడ్‌రూం ముందు నిల్చున్న నారద మహర్షిని రిసీవ్ చేసుకున్నాడు వెంకన్న. కుశలప్రశ్న లయ్యాక నారద మహర్షి చెప్పాడు. "నీ పెళ్ళికి తీసుకున్న అప్పులు తీర్చకనే నువ్వు వజ్రకిరీటం చేయించుకుని, సత్రాలు, అతిథి గృహాలు కట్టించి విలాసాలతో వున్నావని, నామీద కుబేరుడు, కోపంగా వున్నాడు. ఆముక్క కాస్త నీచెవిని వేద్దామని వచ్చి ఇన్ని బాధలు పడ్డాను. నారాయణ... నారాయణ" అంటూ వెళ్ళిపోయాడు నారద మహర్షి.

కాలింగ్ బెల్ మ్రోగింది. మంగ నిద్రపోయింది. మళ్ళీ ఎవరు...అవతల, సుప్రభాతానికి వెళ్ళాలి. అనుకుంటూ చిరాగ్గా వచ్చి తలుపు తీసాడు వెంకన్న. "వెంకన్న వున్నాడామ్మా" అంటూ లోనికొచ్చిన కుబేరుడ్ని చూసి కంగారుగా "ఉన్నారు. రండన్నయ్యా, అంటూ పక్కకి ఒదిగాడాయన. "కుబేరుడు లోనికొచ్చాడు, ఈ రాత్రిపూట ఎక్కడికి వెళ్ళాడమ్మా" అంటూ ద్వారంవైపు వెళుతున్న వ్యక్తిని అనుమానంగా చూస్తూ.

"అరె...... ఎప్పుడొచ్చారన్నయ్యా అంటూ ఆవలిస్తు లేచిన అలివేలు మంగను చూసి విస్తుపోయాడు కుబేరుడు. "అరె.... వెంకన్న లేడామ్మా..." అన్నాడు. ఇప్పుడు మీకెదురుగా రాలేదా... తలుపు తీసింది ఆయనేగా ...." అమాయకంగా అంది మంగ... ఇద్దరూ గుమ్మం దగ్గర కొచ్చి చూశారు. వెంకన్న సుప్రభాతానికి లేటయిందంటూ పరుగులాంటి నడకతో తన ఆఫీటోరియం చేరుకున్నాడు.

సరే... మళ్ళీ వస్తానమ్మా అంటూ తిరుగుముఖం పట్టాడు కుబేరుడు.

## వడ్డెపల్లి పదాలు

నిప్పులాంటిది అప్పు, అందుకే
అది ముప్పు
నిజమెరిగి మసలుకో మనసా!
అప్పులెన్నోచేసి,
లేనిగొప్పకు పోతే
చిప్పలే చివరిగతి తెలుసా?

*

పుడమిపై ప్రతివాడు పుట్టేటి
సమయాన
పిడికిలితో పుడతాడు మనసా!
అందనీ ఆకాశమైననూ పిడికిటే
వుందనే ఆశతో తెలుసా!
ఎంతవాడైననూ గిట్టేటిసమయాన
పిడికిలిని వదలేను మనసా!
ఎంత ఆర్జించినా చింతాకుసైతమ్ము
తనవెంట రాదనే తెలుసా?